# సిద్దిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 335 తెలంగాణ ఆదివారం 31-01 - 2025 ఎడిటర్; మాడురి శ్రీరామ్ పేజీలు : 8 వెల రూ.3/-


## ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియా ..



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్ సుల్తానియా నియమితులయ్యారు.

## సిందూర్ చెరిపినోళ్లని నట్టింట్లో కొట్టాం

### మళ్లీ కన్నెత్తి చూస్తే అడ్రస్ గల్లంతే



హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ అయిన విషయం తెలిసిందే. భారత్ దాడులకు అల్లాడిపోయిన పాక్..శాంతిచర్చల పేరుతో కాళ్లబేరానికి వచ్చింది. న్యూఢిల్లీ, ఇస్లామాబాద్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందంతో పరిస్థితి మారింది.



## త్రివిధ దళాల అధిపతులతో రాజ్‌నాథ్ హైలెవల్ మీటింగ్

హైదరాబాద్: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ దళాల అధిపతులతో ఢిల్లీలో ఉన్నతా స్థాయి సమావేశం నిర్వహించారు. పహల్గాం దాడితో ఆగ్రహించిన భారత్.. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ పై ఎటాక్ చేసిన విషయం తెలిసిందే. 2లో



## కెటీఆర్ కు నాయకత్వం అప్పగిస్తే స్వాగతిస్తా : హరీశ్ రావు

హైదరాబాద్ : బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలున్నాయంటూ వస్తున్న ఊహాగానాలకు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తెరదించారు. పార్టీలో ఎలాంటి వర్గ పోరు లేదని స్పష్టం చేస్తూనే, కేటీఆర్ కు పార్టీ బాధ్యతలు అప్పగించడంపై కీలక వ్యాఖ్యలు చేశారు



## ఇండిగో విమానంలో బాంబు.. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో హైఅలర్ట్

హైదరాబాద్ : భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కోల్‌కతాలోని 'ది నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి' బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది.


## కమర్షియల్ ట్యాక్స్ లక్ష్యాలను చేరుకున్నాం..

- ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ల గుర్తింపును విస్తృతంగా వినియోగించాలి
- ట్రైబల్ సొసైటీల్లో నిజమైన లబ్దిదారులను గుర్తించండి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్: గత సంవత్సరంతో పోలిస్తే వాణిజ్య పన్నుల శాఖలో మొత్తంగా ఆరు శాతం ప్రగతి కనిపించిందని, ఇది ఒక మంచి పరిణామమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో డిప్యూటీ సీఎం అధ్యక్షతన రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. 2లో

## ఆధిపత్య ధోరణులు ప్రదర్శిస్తే.. ఒంటరిగా మిగిలిపోతారు: చైనా



హైదరాబాద్: వేధింపులు, ఆధిపత్య ధోరణులు ప్రదర్శిస్తే.. ఒంటరిగా మిగిలిపోతారని చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అన్నారు. బీజింగ్‌లో లాటిన్ అమెరికన్, కరేబియన్ అధికారుల సమావేశంలో జిన్‌పింగ్ ప్రసంగించారు. 2లో



## అది సీఎం చేసిన హత్యే సీఎం రేవంత్ రెడ్డి

### వడదెబ్బకు అన్నదాత మృతి చెందటంపై కేటీఆర్ విమర్శ

హైదరాబాద్: వడదెబ్బకు ధాన్యపు కుప్పలపైనే అన్నదాత మృతి చెందాడనీ, ఇది సీఎం రేవంత్ చేసిన హత్యేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన రైతు గుగులోతు కిషన్ (51) పంట కొనుగోలు కేంద్రం వద్ద వడదెబ్బతో ప్రాణాలు కోల్పోవటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2లో

## ఆదంపూర్ ఎయిర్ బేస్‌లో

# సైనికులను కలిసిన ప్రధాని

హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ అయిన విషయం తెలిసిందే. భారత్ దాడులకు అల్లాడిపోయిన పాక్..శాంతిచర్చల పేరుతో కాళ్లబేరానికి వచ్చింది. న్యూఢిల్లీ, ఇస్లామాబాద్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందంతో పరిస్థితి మారింది. ఆ తర్వాత సోమవారం సాయంత్రం కూడా ఇరు దేశాల డీజీఎంవోలు హాట్‌లైన్ ద్వారా చర్చలు జరిపారు. సరిహద్దుల్లో బలగాలను తగ్గించేందుకు భారత్-పాకిస్థాన్‌లు అంగీకరించాయి. ఆపరేషన్ సిందూర్ విరమణపై తొలిసారి మీడియాతో జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడిన విషయం తెలిసిందే. తాజాగా ఇవాళ పంజాబ్ రాష్ట్రం జలందర్ జిల్లాలోని ఆదంపూర్ ఎయిర్ బేస్ కు వెళ్లి సైనికులను ప్రధాని కలిశారు. ఈ తర్వాత భారత్ సైనికులతో కలిసి పీఎం ఫోటోలు దిగారు. భారత ఆర్మీ ధైర్య సాహసాలు, శక్తి సామర్థ్యాలు మరవలేనివని ఆయన కొనియాడారు. ఆపరేషన్ సిందూర్‌తో ఇండియాన్ ఆర్మీ సత్తాను ప్రపంచానికి తెలియజేశారని, ఉగ్రవాదుల స్థావరాలను కూల్చివేసి పాక్‌కు గుణపాఠం చెప్పారని పీఎం మోడీ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులను



కలుసుకోవడం తనకు ఆనందంగా ఉందని,దేశం కోసం మన సాయుధ దళాలు చేసే ప్రతిదానికీ భారతదేశం ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటుందని ప్రధాని మోడీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# కమర్షియల్ ట్యాక్స్ లక్ష్యాలను చేరుకున్నాం..

- ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ల గుర్తింపును విస్తృతంగా వినియోగించాలి
- ట్రైబల్ సొసైటీల్లో నిజమైన లబ్ధిదారులను గుర్తించండి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్:

గత సంవత్సరంతో పోలిస్తే వాణిజ్య పన్నుల శాఖలో మొత్తంగా ఆరు శాతం ప్రగతి కనిపించిందని, ఇది ఒక మంచి పరిణామమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో డిప్యూటీ సీఎం అధ్యక్షతన రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కమిటీలో సభ్యులైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు ఈ భేటీలో పాల్గొన్నారు. మార్చిలో సీఎస్టీ, వ్యాట్ రూపంలో ఓవరాల్ గ్రోత్ 600 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకోగా సుమారు రూ.500 కోట్ల ఆదాయం రాష్ట్ర ఖజానాకు సమకూరింది.. ఈ నేపథ్యంలో భవిష్యత్తులోనూ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయం పెంచుకునే క్రమంలో ఎక్కడైనా లీకేజీలు ఉంటే వాటిని గుర్తించి సరి చేయాలని ఆదేశించారు. అపార్ట్మెంట్లు, ఫ్లాట్ల విక్రయాల్లో మంచి ప్రగతి కనిపిస్తున్నప్పటికీ వ్యవసాయ భూములు, ఓపెన్ ఫ్లాట్ల విక్రయాల్లో ఆశించినంత వేగం కనిపించడం లేదని అన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని మంత్రుల బందం అధికారులను ఆదేశించింది.

రవాణా శాఖలో కొత్తగా తీసుకొచ్చిన ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్‌ను వివిధ శాఖల్లోనూ విస్తృతంగా వినియోగించుకుని, పెద్ద మొత్తంలో తనిఖీలు చేపట్టాలని మంత్రుల బృందం ఆదేశించింది. గిరిజన ప్రాంతాల్లో ఉన్న సొసైటీల ద్వారా ఇసుక అమ్మకాలు జరపాలని, నిజమైన వారిని గుర్తించి ట్రైబల్ సొసైటీల్లో సభ్యులుగా చేర్చాలని కోరింది. గిరిజన సంక్షేమ శాఖ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి పకడ్బందీగా అమలు చేసి అసలైన గిరిజనులకు ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించింది. జిల్లా కేంద్రాల్లో ఉన్న విలువైన భూములను గుర్తించి వాటిని సంరక్షించే బాధ్యతలు వెంటనే చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించింది. నిర్మాణ అనుమతుల విషయంలో హెచ్.ఎమ్.డీ.ఏ. వేగం పెంచాలని ఆదేశించింది. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకష్ణారావుతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

లైన్‌మెన్ నుంచి సీఎమ్‌డీ వరకూ ఒకే తరహా యూనిఫారాలు

%-% విద్యుత్ సిబ్బంది అందరికీ డ్రెస్సులు : డిప్యూటీ సీఎం భట్టి

విద్యుత్ శాఖలో పని చేసే లైన్‌మెన్ నుంచి సీఎమ్‌డీ వరకూ అందరికీ ఒకే తరహా యూనిఫారాలను తీసుకొస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. వరంగల్‌లోని నిఫ్ట్‌తో డిజైన్ చేయించి, శాఖలోని సిబ్బంది అందరికీ డ్రెస్సులు ఇస్తామని ఆయన వెల్లడించారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఉద్యోగులు, సిబ్బందితో డిప్యూటీ సీఎం ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% గత మార్చిలో 17,162 మెగావాట్లకు పైగా పీక్ డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం కూడా అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేశామని తెలిపారు. ఈ క్రమంలో ప్రజల కోసం ప్రాణాలకు తెగించి పని చేస్తున్న సిబ్బందిని తమ ప్రభుత్వం తగిన గుర్తించి, గౌరవిస్తుందని వివరించారు. అందులో భాగంగానే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యను తాము అధికారంలోకి రాగానే పరిష్కరించామనీ, తద్వారా వేల మందికి పదోన్నతులు కల్పించామని గుర్తు చేశారు. ఇతర సమస్యలను కూడా వెంటనే పరిశీలించి, పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామీనిచ్చారు.


# త్రివిద దళాల అధిపతులతో రాజ్‌నాథ్ హైలెవల్ మీటింగ్

హైదరాబాద్: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిద దళాల అధిపతులతో ఢిల్లీలో ఉన్నతా స్థాయి సమావేశం నిర్వహించారు. పహల్గాం దాడితో ఆగ్రహించిన భారత్.. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ పై ఎటాక్ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నాటకీయ పరిణామాలతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. దీంతో భారత్ -పాక్ మధ్య ఉద్రిక్తతలకు తెరపడింది. నిన్న ఆపరేషన్ సిందూర్ పై త్రివిద దళాల అధిపతులు మీడియా సమావేశంలో సవివరంగా పేర్కొన్నారు. పాక్ ఉగ్రచర్యలకు మద్దతుగా నిలుస్తోందని, అందుకే ఉగ్రస్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ దాడులు చేసిందని తెలిపారు. అత్యంత శక్తిసామర్థ్యాలతో కూడిన భారత్ గగన తలాన్ని ఛేదించడం పాక్ తరం కాలేదని, ఆ దేశ డ్రోన్లను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. అయితే తాజాగా భారత్ సరిహద్దు వెంట పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడి అవకాశాలు మెండుగా ఉన్నాయని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ఈక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ త్రివిద దళాల అధిపతులతో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఇవాళ ఢిల్లీలో నిర్వహించిన సమావేశానికి వారితో పాటు డిఫెన్స్ సెక్రటరీ, సీడీఎస్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్, నేవీ చీఫ్ విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ హాజరయ్యారు.

## ఆధిపృత ధోరణులు ప్రదర్శిస్తే..

# ఒంటరిగా మిగిలిపోతారు: చైనా

హైదరాబాద్: వేధింపులు, ఆధిపృత ధోరణులు ప్రదర్శిస్తే.. ఒంటరిగా మిగిలిపోతారని చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అన్నారు. బీజింగ్‌లో లాటిన్ అమెరికన్, కరేబియన్ అధికారుల సమావేశంలో జిన్‌పింగ్ ప్రసంగించారు. ప్రపంచ దేశాల్లో మార్పులు వేగవంతం అవుతున్నాయని.. దేశాల మధ్య ఐక్యత, సహకారం అనివార్యం అని చెప్పుకొచ్చారు. వాణిజ్య యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరని జిన్ పింగ్ మరోసారి నొక్కి చెప్పారు. అన్ని దేశాలు కలిసి పనిచేస్తేనే ప్రపంచ శాంతి.. సుస్థిరత సాధ్యమన్నారు. అయితే, అమెరికా చైనా మధ్య టారీఫ్ లకు తాత్కాలిక విరామం ఇచ్చిన తర్వాత ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇటీవల జెనీవా కేంద్రంగా జరిగిన చర్చల్లో అమెరికా-చైనా కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. టారీఫ్ యుద్ధానికి 90 రోజుల పాటు



విరామం ఇస్తున్నట్లు ఇరుదేశాలు ప్రకటించాయి. చైనా వస్తువులపై టారిఫ్ రేటును 115% తగ్గించామని, దీంతో 145% సుంకం కాస్తా 30 శాతానికి పరిమితమైందని యూఎస్ ట్రేడ్ రెప్రెజెంటేటివ్ జేమిసన్ గ్రీర్ ప్రకటించారు. అమెరికా వస్తువులపై చైనా కూడా తన సుంకాన్ని అంతేస్థాయిలో తగ్గించడంతో.. 125% కాస్తా 10 శాతానికి తగ్గింది.

### అప్పటివరకు సింధూ జలాల ఒప్పందం నిలిపివేత : భారత్

హైదరాబాద్ : ఉగ్రవాదాన్ని పెంచిపోషించిన పాకిస్థాన్ పర్యవసానాలను ఎదుర్కోక తప్పదని భారత్ మరోసారి స్పష్టంచేసింది. భారత్‌తో పాటు ప్రపంచ దేశాల్లోని అమాయకులను ఈ ఉగ్రవాదులు బలితీసుకున్నారని పేర్కొంది. సీమాంతర ఉగ్రవాదానికి పాక్ మద్దతు నిలిపివేసే వరకు సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు.

ఇక పాక్ ఆక్రమిత కశ్మీర్ పరిష్కారానికి ద్వైపాక్షిక చర్చలే మార్గమని భారత్ పునరుద్ఘాటించింది. జమ్మూ కశ్మీర్ విషయంలో భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తెలిపింది. ద్వైపాక్షిక చర్చలు తప్ప ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని భారత్ అంగీకరించదని స్పష్టం చేసింది. పీవోకేను పాక్ ఖాళీ చేసే అంశం మాత్రమే మిగిలి ఉందని వెల్లడించింది.

### కెటిఆర్ కు నాయకత్వం అప్పగిస్తే స్వాగతిస్తా : హరీశ్ రావు

హైదరాబాద్ : బీఆర్‌ఎస్‌లో అంతర్గత విభేదాలున్నాయంటూ వస్తున్న ఊహాగానాలకు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తెరదించారు. పార్టీలో ఎలాంటి వర్గ పోరు లేదని స్పష్టం చేస్తూనే, కేటీఆర్ కు పార్టీ బాధ్యతలు అప్పగించడంపై కీలక వ్యాఖ్యలు చేశారు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ పార్టీలో తనకు, కేటీఆర్‌కు మధ్య విభేదాలున్నాయన్న ప్రచారాన్ని హరీశ్ రావు కొట్టిపారేశారు. ఒకవేళ కేటీఆర్‌కు పార్టీ బాధ్యతలు అప్పగిస్తే తాను తప్పకుండా స్వాగతిస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని, ఆయన ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తానని తెలిపారు.

"కేసీఆర్‌కు నేను రాముడికి హనుమంతుడిలా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ మాటే నా బాట. ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆ గీత దాటే ప్రసక్తి లేదు" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవని, అందరం కేసీఆర్ నాయకత్వంలోనే కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన తెలిపారు. గతంలోనూ ఈ అంశంపై చాలాసార్లు స్పష్టతనిచ్చానని గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మోసపోయామని ప్రజలు గ్రహించారని, తిరిగి కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను ప్రస్తుత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్‌ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే చూస్తున్నారని, కాంగ్రెస్ పాలన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

### అది సీఎం చేసిన హత్యే సీఎం రేవంత్ రెడ్డి

వడదెబ్బకు అన్నదాత మృతి చెందటంపై కేటీఆర్ విమర్శ

హైదరాబాద్:వడదెబ్బకు ధాన్యపు కుప్పలపైనే అన్నదాత మృతి చెందాడనీ, ఇది సీఎం రేవంత్ చేసిన హత్యేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన రైతు గుగులోతు కిషన్ (51) పంట కొనుగోలు కేంద్రం వద్ద వడదెబ్బతో ప్రాణాలు కోల్పోవటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఓవైపు ముఖ్యమంత్రి అందాల పోటీల్లో మునిగితేలుతుంటే, మరోవైపు వడదెబ్బకు తాళలేక ఓ రైతు ధాన్యపు కుప్పలపైనే ప్రాణాలు విడిచిన దురదృష్టకర పరిస్థితి. ఇది ముమ్మాటికీ సీఎం చేసిన హత్యే" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. "పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి, రుణమాఫీ పేరిట మోసం చేసి, చివరికి పండిన పంటను సైతం కొనకపోవటంతో రైతన్న అనాథల్లా మారారు. ఇది కేవలం నిర్వాకం కాదు.. ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం."అని అన్నారు. "ఓవైపు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం అకాల వర్షాలతో కండ్లముందే నాశనమవుతోంది. మరోవైపు మండుతున్న ఎండలను తట్టుకోలేక రైతులు బలవుతున్నారు. ఈ దయనీయ పరిస్థితులకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ సర్కారుదే" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "రైతులు కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి పడిగాపులు పడుతున్నారు. కానీ పట్టించుకునే నాథుడే లేడు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? అనే సందేహం ప్రజల్లో పెరుగుతోంది" అని వ్యాఖ్యానిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైన గుగులోతు కిషన్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీఎంకి సోయి ఉంటే, కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, లేదంటే రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

### ఇండిగో విమానంలో బాంబు.. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో హైఅలర్ట్

హైదరాబాద్ : భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కోల్‌కతాలోని 'ది నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి' బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. దీంతో పరిసర ప్రాంతాల్లో హై




అలర్ట్ ప్రకటించారు. కోల్‌కతా నుంచి ముంబయి వెళ్తున్న ఇండిగో విమానంలో బాంబు అమర్చినట్లు గుర్తు తెలియని వ్యక్తి విమానాశ్రయ అధికారులకు ఫోన్ చేసి చెప్పాడు. అక్కడికి కొద్ది నిమిషాల్లోనే ఆ విమానం టేకాఫ్ కావాల్సి ఉంది. అప్రమత్తమైన అధికారులు వెంటనే అందులోని ప్రయాణికులు, లగేజీని కిందికి దింపేశారు. విమానాన్ని 'ఐసోలేషన్ బే'లోకి తీసుకెళ్లి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వస్తువులేవీ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## సిపిఐ ఆకునూరు గ్రామ కమిటీ ఎన్నిక



సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :

మండలంలోని ఆకునూరు గ్రామ సిపిఐ కమిటీ ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా జరిగినట్లు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ తెలిపారు. గ్రామ శాఖ కార్యదర్శిగా పోషబోయిన పరమ శేఖర్, సహాయ కార్యదర్శులుగా కడుదూరి పుల్లారెడ్డి, బోయిని మల్లేశం, కోశాధికారిగా మీనుగు బాలరాజు, కార్యవర్గ సభ్యులుగా అమరగొండ నరసింహులు, బూర్గుల వీరయ్య, తోకల వెంకటేష్ యాదవ్, దొమ్మాట వినయ్, కళ్లెం రాములు, గుడిసె మల్లేశం, బోయిని రాజు, ఉడుత సత్యనారాయణ, కౌన్సిల్ సభ్యులుగా ఎర్ర అశోక్, ఉడుత మహేందర్, సీతారామయ్య తోపాటు 21 మందితో కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. తమ ఎన్నికకు కృషి చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తో పాటు అందే అశోక్ కు గ్రామ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన జిల్లా అధికారి హైమావతి

సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 13



నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గల నాల్గవ అంగన్వాడి సెంటర్ ను డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు %యూవీ, హీూవీ% పిల్లల బరువును ఆమె స్వయంగా పరిశీలించారు. పిల్లల బరువు పెరగడానికి దోహదపడే అంశాలను తీసుకోవలసిన ఆహారపు అలవాట్లను పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు సునీత, రాణి,ఆయాలు జ్యోతి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## గుర్తు తెలియని మహిళ దారుణ హత్య





సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 13

రామాయంపేట మండలం తోనిగండ్ల గ్రామ శివారులో గుర్తు తెలియని మహిళ మృతదేహం కలకలం రేపింది. మంగళవారం ఉదయం మహిళ మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై బాలరాజు విచారణ చేపట్టారు. మహిళను దుండగులు బండరాయితో కొట్టి హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న స్థానిక ఎస్సై బాలరాజు విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను విచారణ అనంతరం తెలియజేస్తామని పోలీసులు తెలియజేశారు. ఈ మహిళ ఎక్కడి ప్రాంతానికి చెందినవి ఇక్కడ ఎవరు హత్య చేశారు లేక ఇంకేదైనా ప్రాంతంలో హత్య చేసి ఇక్కడ తీసుకొని వచ్చి పడవేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు

## దొమ్మాటలో ఉత్సవాలకు హాజరైన డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి

సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :



మండలంలోని కొత్త దొమ్మాట గ్రామంలో దుర్గమ్మ, పెద్దమ్మ పెద్దిరాజు ఉత్సవాలకు మంగళవారం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరై దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మా ఆగం రెడ్డి, నాయకులు మంజ మల్లేశం, కొమ్ము రవి, మహదేవుని శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, రేకులపల్లి విజయలక్ష్మి, తాటికొండ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు తూకం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు కలెక్టర్

**రబీలో జిల్లాలో 400 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**జిల్లాలో 03 లక్షల 50 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలుకు అంచనా**
**ఇప్పటివరకు 1 లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
**కొనుగోలు చేసిన ధాన్యానికి 36192 మంది రైతులకు గాను 181 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో సకాలంలో డబ్బులు జమ**
**తూకంలో పారదర్శకత పాటించాలి కలెక్టర్**
**కొనుగోలు కేంద్రాలలో కావాల్సిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**







సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 13

వరి ధాన్యం కొనుగోలు తూకం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.

మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చిన్న శంకరంపేట్ మండలం గవ్వల పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు వాయుపుత్ర రైస్ మిల్లు సంబంధించిన గోదాం ను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లాలో యాసంగి కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు వారు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని

తీసుకువస్తారని పరిశుభ్రమైన ధాన్యానికి కొనుగోలు తీసుకువచ్చి మద్దతు ధర వచ్చే విధంగా రైతులకు అవగాహన చేయాలన్నారు. తూకం విషయంలో పారదర్శకత అవసరమని ఎటువంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాలో 1,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 36,192 మంది రైతులకు గాను 181 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో సకాలంలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు

71 మిల్లుల లకు ధాన్యం ఎగుమతి చేస్తున్నామని, ధాన్యం అన్లోడింగ్ విషయంలో సమస్యలు తలెత్తకుండా రెవెన్యూ శాఖ ద్వారా ఒక అధికారి నియమించి ప్రత్యేక ప్రణాళిక ద్వారా

చర్యలు చేపడుతున్నామన్నారు.

మిల్స్ కొనుగోలు చేసిన ధాన్యానికి

స్థలం సరిపోకపోతే13,000 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగిన కొన్ని గోడౌన్స్ లీజుకు తీసుకొని అందులో నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు

రైతులు ఎవరికీ ఇబ్బంది లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి గాను రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేమెంట్ పెండింగ్ జరగాల్సిన ధాన్యానికి విషయంలో మిల్లర్స్ అంగీకార పత్రం తీసుకుని 48 గంటల్లో అకౌంట్లో డబ్బులు అయ్యేవిధంగా చూస్తున్నామన్నారు. రాబోవు 15 రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు.

రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సహకరించి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో శంకరంపేట తాసిల్దార్ మన్నన్ , కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## శ్రీ సాయి నర్సింగ్ హోమ్ లో తనిఖీ చేపట్టిన జిల్లా వైద్య అధికారులు..

సిద్దిపేట టైమ్స్ రామయంపేట మే 13




నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ను మంగళవారం నర్సాపూర్ మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సృజన,మెదక్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అనిలా, సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు అపార్షన్లు చేయడం జరుగుతుందని ఫిర్యాదు రావడంతో దవఖానలో ఆకస్మిక తనిఖీ చేపట్టి రిజిస్టర్ లను పరిశీలించడం జరిగిందన్నారు. నివేదికను డిఎంహెచ్ఓ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రగతి ధర్మారం డాక్టర్ హరిప్రియ, సిహెచ్ఓ కొండయ్య, హెచ్ఇఓ రామారావు,వెంకటేశ్వర్ రావు, ఏఎన్ఎం బాలమణి,లు ఉన్నారు.

# గుర్తు తెలియని మహిళ దారుణ హత్య...

**ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి..**

సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 13



రామాయంపేట మండలం తోనిగండ్ల గ్రామ శివారులో గుర్తు తెలియని మహిళ మృతదేహం కలకలం రేపింది. మంగళవారం ఉదయం మహిళ మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై బాలరాజు విచారణ చేపట్టారు. మహిళను దుండగులు బండరాయితో కొట్టి హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న స్థానిక ఎస్సై బాలరాజు విచారణ చేపట్టారు. అనంతరం హత్య ఘటన స్థలాన్ని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సందర్శించారు. హత్య జరిగిన తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హత్యకు సంబంధించిన విషయాలను స్థానిక సీఐ వెంకటరాజా గౌడ్, ఎస్సై బాలరాజు,లను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుడి చేయి పై రజిత అని, ఎడమ చేతి పైన మహేష్ అని పచ్చబొట్టు రాసి ఉందని రెండు కాళ్లు అంగవైకల్యం కలిగి ఉందని తెలిపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్లూస్ టీమ్స్ సహకారంతో మృతురాలి పూర్తి వివరాలు అడ్రస్ ను తెలుసుకోవాలని ఆదేశించారు.

## సైనికులకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట అర్బన్, మే 13:



ఆపరేషన్ సింధూర్ పేరిట భారత సైనికులు ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికి గర్వకారణంగా ఉన్నాయని ది సిద్దిపేట టాక్సీ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అబ్బు రమేష్, ఉపాధ్యక్షులు బైరి నరేష్ అన్నారు. భారత సైనికులకు సంఘీభావాన్ని తెలుపుతూ మంగళవారం సిద్దిపేటలో ది సిద్దిపేట టాక్సీ డ్రైవర్ సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్, నరేష్, రవి, యాదగిరి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యముతో భవన నిర్మాణ మేస్త్రి మృతి

సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :



అనారోగ్యంతో భవన నిర్మాణ మేస్త్రి గదరాజు లాజర్ (70) మృతిచెందిన సంఘటన మండలంలోని కడవేరుగులో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లాజర్ ( రామయ్య) హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతునికి భార్య కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు డెస్క్ వెరిఫికేషన్ వేగంగా జరగాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

సిద్ధిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 13

,రాజీవ్ యువ వికాసం పథకం కు సంబందించిన లబ్ధిదారుల డెస్క్ వెరిఫికేషన్ , ఇందిరమ్మ ఇండ్ల మంజూరి , గ్రామాలలో తాగునీటి ఎద్దడి పై నివారణ ప్రక్రియ మీద, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలతో కలిసి జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం సంబంధించి బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్,ఎస్సి కార్పొరేషన్ ఈ డి అధికారులతో డెస్క్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు

యూనిట్ ల వారీగా ఉన్న లక్ష్యం కి సంబంధించి వచ్చిన దరఖాస్తు లలో...ఎంత మందివి డెస్క్ వెరిఫికేషన్ చెక్ చేసారు... ఇంకా ఎంత మందివి చేయాలి..

డెస్క్ వెరిఫికేషన్ పూర్తి అయిన దరఖాస్తు లలో ఎంత మందిని అర్హులుగా గుర్తించ్చారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు

ఇందిరమ్మ ఇండ్లను త్వరలో అర్హత గల లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని గ్రౌండింగ్ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు

జిల్లాలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకోవాలని త్రాగునీటిపై క్షేత్రస్థాయిలో సమస్యలు ఉత్పన్నమైన పక్షంలో నివృత్తికి చేస్తూ గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు సమృద్ధిగా అందజేయాలని సూచించారు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం గా పూర్తి చేసి...అర్హులకి సంక్షేమ ఫలాలను అందించాలన్నారు

# మహంకాళి అమ్మ వారి ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొ న్న బి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి





సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 13

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో నూతనంగా ప్రతిష్టాపన చేస్తున్న మహంకాలమ్మ దేవాలయం ప్రతిష్టాపన ఉత్సవాలకు బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అర్చకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అర్చకులు వెంకట రామ్మోహన్ శర్మ సంతోష్ శర్మ,వేద ఆశీర్వాదం చేశారు.

అంతకుముందు పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, నిజాంపేట పిఎసిఎస్ చైర్మన్ పప్పుల బాపురెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కరరావు, మాజీ ఎంపిటిసి నంద్యాల బాల్రెడ్డి,మున్నూరు కాపు సంఘ నాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, భాజకిష్టయ్య, బాజా దుర్గయ్య, భాజ సత్తయ్య, ఆకుల మహేందర్ తదితర మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు

# టియు జెఎసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ సుల్తాన

**- సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా సోషల్ రిఫార్మషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి తెలిపారు. మంగళవారం తార్నాక హైదరాబాద్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలు జిల్లాల కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి మలిదశ ఉద్యమాలలో ఎంతో మంది ఉద్యమకారులు పాల్గొని ఎన్నో త్యాగాలు చేసి రాష్ట్రం సిద్ధించే వరకు పోరాటం చేశారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజమైన ఉద్యమకారులకు సరైన గుర్తింపు లేదన్నారు. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి



అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు అనేక హామీలను ఇచ్చిందని, ఆ హామీలు అమలు చేయడం కోసం తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ పోరాటం చేస్తుందన్నారు. దానిలో భాగంగానే సిద్దిపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ సుల్తాన ఉమర్ ను నియమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మహమ్మద్ సుల్తాన ఉమర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను ఏకం చేయడానికి తనవంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఎన్నో హామీలను ఇచ్చిందని ఆ హామీలు అమలు చేసేంతవరకు టియు జెఎసి పక్షాన పోరాడుతామన్నారు.అలాగే టియు జెఎసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా తనని నియమించినందుకు టియు జెఎసి రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామ్ రెడ్డి, కోశాధికారి కళ్లెం ప్రసాద్, వేముల యాదగిరి, డోలక్ యాదగిరి, బాకారం లావణ్య, కందుల ధనలక్ష్మి తో పాటు నా ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పదవ తరగతి విద్యార్థులను సన్మానించిన ఉజ్వల యాజమాన్యం.

సిద్దిపేట టైమ్స్ సంగారెడ్డి ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లామంగళవారం నాడు సదాశివపేటలోని స్థానిక ఉజ్వల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో సదాశివపేట, మునిపల్లి, కొండాపూర్, మోమిన్ పెట్, మర్పల్లి మండలాల్లోని 90 పాఠశాలల పదవ తరగతి పాఠశాలల వారీగా ప్రథమ, ద్వితీయ, ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సదాశివపేట ఎంఈఓ ఎం శంకర్ విచ్చేసి విద్యార్థులను సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులందరూ భవిష్యత్తులో ఇదే పట్టుదలతో నిర్దిష్టమైన



లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి చదివి తల్లిదండ్రుల యొక్క ఆశలను నెరవేర్చాలని అన్నారు. విద్యార్థులను సన్మానించడం అనే ఆలోచన కళాశాల యాజమాన్యం కు రావడం చాలా అభినందనీయమని అన్నారు. ఇట్టి కార్యక్రమాలు విద్యార్థులకు చాలా ప్రేరణ కల్పిస్తాయి అని అన్నారు.



ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, డైరెక్టర్లు రఘువర్ధన్ రెడ్డి, నీలకంఠం, ముద్ద నాగనాథ్, కరస్పాండెంట్ పోల వెంకటేశం, లెక్చరర్లు సునీత, నరేష్, వరలక్ష్మి, జీవిత, లావణ్య, సమీర్, రాజు, మమతలు పాల్గొన్నారు.

## రాజిరెడ్డి మరణం చాలా బాధాకరం



- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే
- ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

సిద్దిపేట్ టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి

ఒక మంచి నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున అక్బర్పేట్/భూంపల్లి మండలం పోతారెడ్డి పేట గ్రామానికి చెందిన పాతూరి రాజిరెడ్డి గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. అంతేకాకుండా వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా రావాల్సిన ప్రతి ఒక్క పథకాన్ని అందేలా కృషి చేస్తానన్నారు. వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాసం, బిఆర్ఎస్ నాయకులు దమ్మ గౌని ప్రశాంత్ గౌడ్ , చింతల కృష్ణ , జీడిపల్లి రవి , శ్రీనివాస్ గౌడ్, కిషన్ రెడ్డి , శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వేసవి శిబిరంలో విద్యార్థులకు యోగాభ్యాసం




సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 13

రామాయంపేట పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గత 15 రోజుల నుండి వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతుంది. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. శిక్షణలో భాగంగా నేడు యోగా గురువు మద్దెల భరత్ ఆధ్వర్యంలో ధ్యానం, ప్రాణాయామం, ఆసనాలు, చిత్రలేఖనంలో మెలకువలు, కథలు, పొడుపు కథలలో శిక్షణ ఇస్తున్నారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులకు షటిల్ బ్యాట్మెంటన్ వాలీబాల్ క్యారమ్స్ వంటి ఆటలలో కూడా శిక్షణ ఇస్తున్నామని ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని అందరూ ఉపయోగించుకోవాలని వారు సూచించారు.

## మహంకాళమ్మ ఆలయ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు



సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 13

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మున్నూరు కాపు కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి మహంకాళి అమ్మవారి యంత్ర విగ్రహ ప్రతిష్ట ధ్వజ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవాల్లో భాగంగా గణపతి పూజ పుణ్యావచనం అఖండ దీప స్థాపన, మూల యంత్ర జప హొమా యజ్ఞం చేపట్టామన్నారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు.అనంతరం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోపురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు లక్ష్మి నారాయణ, ఆకుల తిర్మల్, బాజా కిష్టయ్య, ఆకుల సత్తయ్య, ఆకుల దుబ్బరాజయ్య, బాజా తిరుమలయ్య, బాజా సత్తయ్య,బాజా రవీందర్, ఆకుల మహేందర్, బాజా రమేష్,మైపాల్,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎదిగే పిల్లలకు శారీరక దారుఢ్యం, మానసిక దృఢత్వం ఎంతో అవసరం..



సంక్షేమ సిద్ధి యోగ సభ్యులు పెద్ది మనోహర్..

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట మే 13

ఎదిగే పిల్లలకు శారీరక దారుఢ్యం, మానసిక దృఢత్వం ఎంతో అవసరమని సంక్షేమ సిద్ధి యోగ సభ్యులు పెద్ది మనోహర్ అన్నారు. సిద్దిపేట ప్రెస్క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంక్షేమ సిద్ధి యోగ సభ్యులతో కలిసి వారు మాట్లాడారు. 8 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసులోపు బాల బాలికలకు శారీరక దారుఢ్యం, మనోవికాసం, ఆధ్యాత్మికత, మానసికల్లాసం పెంపొందించుటకు సిద్దిపేటలో సంక్షేమ సిద్ధియోగ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్యాంపు సిద్దిపేట పట్టణంలోని లాల్ కమాన్ పక్కన గల సుందర సత్సంగ భవనంలో పది రోజులు జరుగుతుందన్నారు. ఈ సమ్మర్ క్యాంపు లో విద్యార్థులకు శారీరక మానసిక ఆరోగ్యం కోసం యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ఆత్మ రక్షణ కోసం కర్ర సామ విద్య, మానసిక వికాసం కోసం చిత్రలేఖనం, మానసికైలాసం కోసం జానపద నృత్య శిక్షణ, ఆధ్యాత్మికత పెంపొందించుటకు భగవద్గీత, పూజా విధానం నేర్పిస్తామన్నారు. ఈ క్యాంపులో పాల్గొనే విద్యార్థుల వద్ద నామమాత్రపు రుసుము మాత్రమే తీసుకుంటున్నామని, ఈ అవకాశాన్ని సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రభుదాస్, బిర్యాని మనోహర్, రాజేంద్ర ప్రసాద్, పోతుల రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్



### - 94.6 మంది హాజరు
### - 12 రోజుల్లో ఫలితాల విడుదల

సిద్దిపేట టైమ్స్, నంగునూరు మే 13:


రాష్ట్రంలోని పాలిటెక్నిక్ లలో ఇంజనీరింగ్ , నాన్ ఇంజనీరింగ్, వ్యవసాయ, పశువైద్య డిప్లమా కోర్సులలో ప్రవేశం కోసం నిర్వహించిన పాలిసెట్-2025 ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని సిద్దిపేట గజ్వేల్ పట్టణాలలోని పరీక్షా కేంద్రాలలో మంగళవారం నిర్వహించిన పరీక్షకు 94.6 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని పాలిసెట్-2025 సిద్దిపేట, గజ్వేల్ సమన్వయకర్తలు అలుగోజు గోవర్ధన్, సి.హెచ్. కృష్ణారావు తెలిపారు. 12 రోజుల్లో ఫలితాలు విడుదలవుతాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 3,801 మంది పాలిసెట్ కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీరిలో 1,781 మంది బాలురు, 2,020 మంది బాలికలు ఉన్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 3,596 మంది పరీక్షకు హాజరు కాగా 1,678 బాలురు, 1,918 మంది బాలికలు హాజరయ్యారని వివరించారు. సిద్దిపేట పట్టణంలో ఐదు పరీక్షా కేంద్రాలలో బాలురు 1,217, బాలికలు 1,389 కలిపి మొత్తం 2,606 విద్యార్థులకు బాలురు 1,141, బాలికలు1,326 మంది కలిపి మొత్తం 2,467 మంది పరీక్షలు రాశారని సిద్దిపేట సమన్వయకర్త ఆలుగోజు గోవర్ధన్ తెలిపారు. గజ్వేల్ పట్టణంలో మూడు పరీక్షా కేంద్రాలలో బాలురు 564, బాలికలు 631 కలిపి మొత్తం 1,195 మందికి గానూ బాలురు 537, బాలికలు 592 కలిపి మొత్తం 1,129 పాలీసెట్ రాశారని గజ్వేల్ పాలిసెట్ సమన్వయకర్త కృష్ణారావు వివరించారు.



## నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి గాను 90 కోట్ల నిధులతో రహదారుల అభివృద్ధి:మంత్రి దామోదర రాజనర్సింహ.

సిద్దిపేట టైమ్స్ సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా

మంగళవారం నాడు సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామం నుండి సింగూర్ ప్రాజెక్ట్ వరకు ఎం ఆర్ ఆర్ నిధులతో 5 కోట్ల 25 లక్షల 30000 రూపాయలతో 7.51 %ఎ% రోడ్డుకు భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథి వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు %జ% . దామోదర్ రాజనరసింహ, టీజీఐఐసీ ఛైర్పర్సన్ శ్రీ తూర్పు నిర్మల జగ్గారెడ్డి , ఎంపీ రఘునందన్ రావు ఈ కార్యక్రమానికి విచ్చేశారు, అలాగే ఈ కార్యక్రమం లో మన సీడీసీ ఛైర్మెన్ గడీల రాం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన్న , ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కుమార్,మండలంలోని తాజా మాజీ ఎంపీటీసీలు తాజా మాజీ సర్పంచులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మండల నాయకులు అన్ని గ్రామాల నాయకులు ,కార్యకర్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎల్లమ్మ చెరువు కట్ట వెడెల్పు పెంచాలి





## మున్సిపల్ కమిషనర్ కు బిజెపి వినతి పత్రం

సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:

హుస్నాబాద్ పట్టణంలోని మీని ట్యాంక్ బండ్ బ్యూటిఫికేషన్ పనులు జరుగుతున్న సందర్భంలో ఎల్లమ్మ చెరువు కట్ట వెడెల్పు పెంచాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ కు మంగళవారం రోజు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ%ౌ% ప్రతి సంవత్సరం హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట మీద బతుకమ్మ పండుగ వేడుకలు వేలాది మంది మహిళలు, వారి కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించుకుంటారని, ఎల్లమ్మ చెరువు కట్ట బ్యూటిఫికేషన్ పనులు జరుగుతున్న సందర్భంలో కట్ట మొత్తం వాటర్ ఫౌంటైన్, పైలాన్, పిల్లర్స్ తో కట్ట ఇరుకుగా మారిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి చివరి వరకు కట్ట వెడెల్పు పెంచుతే ఎదావిధిగా బతుకమ్మ ఆడుకునే సౌలభ్యం, అలాగే మార్నింగ్ వాకింగ్, జాగింగ్ చేసే వారికి కూడా ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఏదైనా ఈవెంట్స్ ఉన్న కట్ట పైనా చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. కాబట్టి ప్రజా అవసరాలకు అనుగుణంగా కట్ట వెడెల్పు పెంచాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, బోడిగే వెంకటేష్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు వేల్పుల నాగార్జున్,వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, మండల కార్యదర్శి బానోతు అనిల్ నాయక్, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, దొంతరబోయిన సాంబరాజు, బొనగిరి రాజేష్, వరికోలు నాగరాజు, మోర రమేష్, బీజేపీ పట్టణ నాయకులు బొప్పిశెట్టి సాయికుమార్, పచ్చిమట్ల రాంబాబు, మల్లెత్తుల మహేష్, గడిపే శ్రీధర్, ఉప్పరపెల్లి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ వలలు

## భవిష్యత్తుకు ప్రమాదాలు పిల్లల వికాసానికి దారులు పరుద్దాం అద్భుత ప్రదర్శనలతో బాల సంస్కార్ ఉత్సవం





సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట మే 13 :

సిద్దిపేట వ్యాస మహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం చంద్రమౌళి గార్డెన్లో జరిగిన బాల సంస్కార్ ముగింపు ఉత్సవం కన్నుల పందుగ గా సాగింది. పిల్లల కళ విన్యాసాలు , యోగ , అబాకాస్ , కర్ర సాము , నృత్యాలు మొదలు ప్రదర్శనలతో ఉత్సాహం పరవళ్ళు తొక్కింది. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మధు మాట్లాడుతూ సెల్ ఫోన్లు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలను వాటి నుంచి రక్షిస్తేనే వారి భవిష్యత్తుకు చక్కటి దారులు పరిచినట్లు అవుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో సన్నిహితం కావాలన్నారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు ఇంట్లో వారందరూ వేసవి సెలవులను పిల్లల మానసిక , శారీరక వికాసానికి తోడ్పడే విధంగా సహకరించే వారిని చెప్పారు . మారిన పరిస్థితుల్లో తల్లిదండ్రులు , పిల్లలు సెల్ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని ఇది చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు మాట్లాడుతూ బాల్యం అద్భుతమైనదని అన్నారు. బాల్యాన్ని అద్భుతంగా మల్చవలసిన బాధ్యత తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు , సమాజం తీసుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి , సాంప్రదాయాల పునాదులపై అద్భుతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని పిల్లలకు సూచించారు. ఇందుకు రామాయణము , భారతము , భాగవతము మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు .పిల్లల వికాసానికి అవరోధంగా మారుతున్న అడ్డుగోడలను తల్లిదండ్రులు తొలగించాలని సూచించారు . వ్యాస మహర్షి యోగా సొసైటీ చైర్మన్ డాక్టర్ అరవింద్ , అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ ప్రెస్ అకాడమీ పూర్వ సభ్యులు కే .అంజయ్య , సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్ , సిద్దిపేట ఎన్జీవో భవన్ అధ్యక్షులు ఐతా అంజయ్య లు మాట్లాడుతూ వేసవి సెలవులను పిల్లల అందమైన భవిష్యత్తుకు సద్వినియోగపరచే విధంగా శిక్షణలు ఇప్పించాలని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి బాల సంస్కార్ వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలతో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మెలకువలను నేర్పుతున్నట్టు తెలిపారు. రాష్ట్ర యోగ అధ్యయన పరిషత్ సభ్యులు , ప్రముఖ యోగ శిక్షకులు తోట సతీష్ , బాల సంస్కార్ డైరెక్టర్ తోట సంధ్య లు మాట్లాడుతూ 20 రోజులపాటు నిర్వహించిన శిక్షణలో సాంప్రదాయ, ఆధునిక శిక్షణలను అందించినట్లు చెప్పారు. ఎండలను లెక్కచేయకుండా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం, తల్లిదండ్రులు వారికి సహకరించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజ్ కుమార్ , సురేష్, సాయి, యాదగిరి, చారి, విజయలక్ష్మి, ప్రవీణ్, రాజేష్, పవన్, శమంత్, సింధూరి, పూజ, మనీషా, దీపక్ ప్పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

## రైస్ మిల్లులో అవకతవకలు జరిగిన కేసులో ముగ్గురి అరెస్ట్

సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:

కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన శ్రీనివాస రైస్ మిల్లు లో సివిల్ సప్లై అధికారులు 2022-23,2023-24 సంవత్సరాలకు సీఎంఆర్ గురించి అప్పగించిన ధాన్యం మిల్లింగులో జరిగిన అవకతవకలను గుర్తించి అందుకు బాధ్యులైన మిల్లు యజమానులు ఆకుల ప్రతాప్, ఆకుల శ్రీనివాస్, ఆకుల కృష్ణ లపై ఫిర్యాదు చెయ్యగా అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్టు సీఐ శ్రీను మంగళవారం తెలిపారు. సంబంధిత అధికారులు పరిశీలన చేయగా 18,513 క్వింటాళ్లు సుమారు 4,57,93,542 విలువైన ధాన్యం మిల్లింగులో అక్రమాలు జరిగాయని తగు చర్యల కోసం జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ప్రవీణ్ ఫిర్యాదు ఇవ్వగా కొమురవెల్లి పోలీస్టేషన్లో కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి డిమాండ్ కు పంపారు. కేసు పరిశోధన కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## వరకట్నపు వేధింపులతో మహిళ మృతికి కారణమైన కేసులో నలుగురు నిందితులను అరెస్టు





### - సిద్దిపేట ఏసీపీ మధులి

సిద్దిపేట టైమ్స్ సిద్దిపేట టౌన్:

వరకట్నపు వేధింపులతో మహిళ మృతికి కారణమైన కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సిద్దిపేట ఏసీపీ మధు చెప్పారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివేకానంద కాలనీ కి చెందిన మృతురాలు చెన్న అక్షయ కు నిందితుడు పవన్ ను 2019 సంవత్సరం లో ప్రేమ వివాహం చేసుకున్నారు. తర్వాత ఇరు కుటుంబాలు మళ్ళీ 2020 లో పెళ్లి చేసి 5 లక్షల కట్నం, 4 తులాల బంగారం పెట్టారని చెప్పారు వారికీ ఇద్దరు మగ పిల్లలు మాన్విత్, లోక్షిత్ సంతానం ఉన్నట్లు తెలిపారు తరువాత నిందితులు మృతురాలిని అదనపు వరకట్నం కోసం వేదించగా ఆ వేధింపులు తాళలేక ఈ నెల 18 న మధ్యాహ్నం 3 గంటలకు గుర్తు తెలియని మందు తాగి ఆత్మహత్య చేసుకొని చికిత్స పొందుతూ సిద్దిపేట గవర్నమెంట్ ఆసుపత్రి లో మృతి చెందినట్లు తెలిపారు తర్వాత ఫిర్యాది ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిద్దిపేట- %××% టౌన్ లో కేసు నమోదు కాగా, కేసు పరిశోధన చేయగా కారకులైన భర్త పవన్, అత్తమామ కనకవ్వ సత్తయ్యమరిది కళ్యాణ్ నలుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మే 31 వరకు.. ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు మరోసారి పొడిగింపు




హైదరాబాద్: లేఅవుట్ రెగ్యులరైజేషన్ సీమ్ (%ూ=ూ%) ఫీజుపై ఇస్తున్న 25 శాతం రాయితీ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 3వ తేదీతో ముగిసిన గడువును మే 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వన్ టైమ్ సెటిల్మెంట్ ప్రకటించిన ప్రభుత్వం.. ఎల్ఆర్ఎస్పై రాయితీ గడువును తొలుత మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. ఆ తర్వాత దాన్ని ఏప్రిల్ 30 వరకు, ఆ తర్వాత మే 3 వరకు పొడిగించింది. తాజాగా మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది.

సాంకేతిక సమస్యలు తలెత్తడం, ప్రజల నుంచి స్పందన లేకపోవడం తదితర కారణాలు పథకం అమలుకు అడ్డంకిగా మారిన నేపథ్యంలో రాయితీ గడువును మళ్లీ మళ్లీ పొడిగిస్తున్నట్టు తెలిసింది. 2020లో ప్రారంభమైన లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం కింద 25.67 లక్షల దరఖాస్తులొచ్చాయి. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారిలో 40 శాతం మందికి అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారు.

అయితే 5.19 లక్షల మంది మాత్రమే ఏప్రిల్ 30 నాటికి చెల్లింపులు పూర్తి చేశారు. ఈ పథకం ద్వారా రూ.20,000 కోట్ల ఆదాయాన్ని ఆశించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పటివరకు రూ.1,863 కోట్లు మాత్రమే సమీకరించగలిగింది. ఈ నేపథ్యంలో మరింత మంది దరఖాస్తుదారులకు అవకాశం కల్పించేందుకు గడువును జూన్ వరకు పొడిగించే యోచనలో ఉన్నది.

# లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత ఉండాలి

**-గరిమా అగర్వాల్, జిల్లా అదనపు కలెక్టర్**
**- సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**
**- ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన**
**- పామ్ ఆయిల్ తోటల పరిశీలన**







సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 13:

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పామ్ ఆయిల్ తోటలను మంగళవారం పరిశీలించారు. అక్కెనపల్లి గ్రామానికి చెందిన తిప్పని నాగేందర్ పామ్ ఆయిల్ తోటను సందర్శించారు. పంట దిగుబడి ఎలా వస్తుంది, సాగులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు నివృత్తి చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఫామ్ ఆయిల్ సాగులో భాగంగా రైతులకు ఎరువులు, నిర్వహణ ఖర్చులు సకాలంలో అందుతున్నాయా అని ప్రశ్నించారు. పంట సాగులో తీసుకోవాల్సిన మెళకువలను ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యానవన అధికారులకు అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ సూచించారు. నంగునూరు మండలంలో పామ్ ఆయిల్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం నర్మెటలో చివరి దశలో ఉందని తదనుగుణంగా నంగునూరులో ఫామ్ ఆయిల్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఫామ్ ఆయిల్ సాగును పెంచేలా కృషి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట డీపీవో దేవికీదేవి, తహశీల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప, ఉద్యానవన శాఖ అధికారులు భాస్కర్, నితీశ్, ఏవో గీత, ఇంచార్జీ ఎంపిఓ ప్రభాకర్ రావు, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, రైతులు నాగేందర్, కిష్టయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉండాలి

రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ సూచించారు.నంగునూరు మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ దేవికి దేవి, ఇందిరమ్మ హౌసింగ్ డిప్యూటీ ఈఈ శంకర్ లతో కలిసి మంగళవారం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లకు చెందిన రికార్డులను పరిశీలించారు. నంగునూరు మండలంలో రాజీవ్ యువ వికాసం కింద ఎన్ని దరఖాస్తులు స్వీకరించారని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలా జరుగుతుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మప్ప, ఇందిరమ్మ హౌసింగ్ ఏఈ మౌనిక, ఇంచార్జ్ ఎంపిఓ ప్రభాకర్ రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

నంగునూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా అదన కలెక్టర్ గరిమా అగర్వాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ గది, లేబర్ గది, రోగుల గదులు, ల్యాబ్ లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. రోజు వారీగా ఓపీ, వైద్య సేవలను ఎలా అందిస్తున్నారని అడిగారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ ఆకస్మిక తనిఖీ చేసే సమయంలో ల్యాబ్ గదికి తాళం వేసి ఉండడంతో ఎందుకు తాళం వేశారని వైద్యాధికారిని నిలదీశారు. వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. నంగునూరులో 50 పడకల ఆసుపత్రిని నిర్మించినప్పటికీ ఎప్పుడూ వైద్యులు అందుబాటులో ఉండడం లేదని, సరైనా వైద్యం అందక రెండు రోజుల క్రితం ఒక వ్యక్తి ప్రాణాలను కోల్పోయారని బిజేపి మండల అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డి అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఆసుపత్రిలో ఈసీజీ సేవలు లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. డీపీవో దేవికి దేవి, ఎంపీడీవో లక్ష్మప్ప, ఇంచార్జీ ఎంపీవో ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ ఉన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రం తనిఖీ

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు ఎంత మంది రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేశారని, ఎంత మంది రైతుల ఖాతాలో డబ్బులు వేశారని ఐకేపీ ఏపీఎం మహిపాల్ ను ఆరా తీశారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి రంగు మారుతోందని, మొలకెత్తుతోందని కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లర్లకు పంపి ట్రక్కు షీట్లను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో గానీ, డబ్బులు జమ చేసే విషయంలో గానీ నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. డీపీవో దేవికి దేవి, తహశీల్దార్ సరిత, ఏవో గీత, ఎంపీడీవో లక్ష్మప్ప, ఇంచార్జీ ఎంపీవో ప్రభాకర్ రావు, రెవెన్యూ ఇనస్పెక్టర్ పయ్యావుల లింగం, రైతులు ఉన్నారు.

# నేటి పొదుపే వృద్ధాప్యంలో జీవనోపాధి

**నాటి యాభై రూపాయల పొదుపే నేడు కోటికి చేరింది**
**అంక్షాపూర్ పురుషుల పొదుపు సంఘం 25 వసంతాల వార్షికోత్సవం**
**అంక్షాపూర్ అన్ని గ్రామాలకు ఆదర్శం**
**వ్యవస్థాపక అధ్యక్షుడు నరోత్తం రెడ్డి**





**సిద్దిపేట టైమ్స్, నంగునూరు మే 13:**

ప్రతి వ్యక్తి తాను సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత పొదుపు చేసుకున్నప్పుడే అది వృద్ధాప్యంలో ఎంతగానో ఉపయోగపడుతుందని అంక్షాపూర్ పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బూసిరెడ్డి నరోత్తం రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ పురుషుల పొదుపు సంఘం 25 వార్షికోత్సవం ప్రస్తుత అధ్యక్షుడు పబ్బ అనంత రాజయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సందర్భంగా నరోత్తమ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాల నిండిన పురుషులు ఎంతో కొంత పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలనే ఉద్దేశంతో 2000 సంవత్సరంలో పురుషుల పొదుపు సంఘాన్ని ప్రారంభించామన్నారు. మనిషి ఒక్కంటికి నెలకు 50 చొప్పున 46 మంది కలిసి ఒక సంఘం గా ఏర్పాటు చేసుకొన్నామన్నారు. ఇదే సంఘం 2025 సంవత్సరం మార్చి నాటికి 324 మంది సభ్యులతో పొదుపు రూ.1.16 కోట్లకు చేరిందన్నారు. ఈ సంఘం పరిసర ప్రాంత గ్రామాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. పాతిక సంవత్సరాల నుండి అంచలంచెలుగా ఎదిగిన పొదుపు సంఘంలో జరిగిన లావాదేవీలపై చర్చించి వచ్చే సంవత్సరం అంచనాలు వేసుకొని ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. గత 25 సంవత్సరాలలో వాటినే నెల నెల ఒకరికి ఒకరు అప్పు రూపంలో తీసుకుంటూ సభ్యుల డబ్బులతోనే స్వంత భవనం ఏర్పాటు చేసుకోవడం గర్వంగా ఉందన్నారు. నేటి కాలాన్ని కనుగుణంగా కంప్యూటర్ ద్వారా లావాదేవీలను నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. పొదుపు ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంది పరిసర ప్రాంత గ్రామాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఘం మరింత అభివృద్ధి చెంది రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘం ప్రథమ సభ్యుని ఖాతాలో 25 సంవత్సరాలలో దాదాపు రూ.50 వేల నిలువ అయినట్లు తెలిపారు. సమావేశం అనంతరం సంఘానికి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా చంద్రారెడ్డి తోపాటు 11 మంది పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సమితి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి, బెజుగామ రాములు, బందారం సూరయ్య, సునంద రెడ్డి, నరసింహారెడ్డితో పాటు పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు. పాతిక వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘం స్థాపించిన అధ్యక్షుడు బూసి రెడ్డి నరోత్తం రెడ్డిని, అప్పటి నుండి నుండి నేటి వరకు అధ్యక్షులుగా కొనసాగిన వారిని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించి సమావేశంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు .





# ప్రజలందరికీ
# శ్రీ రేణుకా మాత దీవెనలతో సుభిక్షంగా ఉండాలి

**ఉప్పర్ పల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం**
**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ,**



సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్ మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం నుండి కొనసాగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అంతకుముందు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి పూర్ణకుంభాలతో శాస్త్రుల రాజేశ్వర శర్మ ఆహ్వానించి ప్రత్యేక పూజలను నిర్వహించారు .శ్రీ రేణుకా మాత దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి శాస్త్రులు రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కల్యాణోత్సవం భాజా భజంత్రీలతో ప్రజలందరూ కళ్యాణోత్సవాన్ని వీక్షించారు . అనంతరం కళ్యాణ మహోత్సవానికి తిలకించ వచ్చిన గ్రామ ప్రజలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి తమ, తమ మొక్కులను చెల్లించుకున్నారు. కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్ ,స్థానిక ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్, తాజా మాజీ సర్పంచ్ చిత్తూర్ గౌడ్, రవీందర్ గౌడ్, నాగరాజు గౌడ్ తో పాటు గోడ కులస్తులు గ్రామ ప్రజలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

